క్లుప్తంగా

వినియోగదారుల హక్కుల పరిరక్షణకు కృషి



ప్రసన్నకుమార్‌ను సన్మానిస్తున్న మండల వినియోగదారుల కమిటీ సభ్యులు

ముంచంగిపుట్టు: జిల్లా వినియోగదారుల సేవ కమిటీలో మండలానికి చెందిన సోనియా ప్రసన్నకుమార్ ఎన్నిక అవడంతో గురువారం మండల వినియోగదారుల కమిటీ సభ్యులు సన్మాన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసన్నకుమార్‌ను ఘనంగా సన్మానించి, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రసన్నకుమార్ మాట్లాడుతూ వినియోగదారుల హక్కుల రక్షణ కోసం సంఘం తరఫున కృషి చేస్తామన్నారు. కమిటీ సభ్యులు సూర్య జ్యోతి, మోహన్, గాసి రాందొర, నాగభూషణం, వర్తకులు రమణ, గుప్తా పాల్గొన్నారు.

పెద్దూరులో పల్లెనిద్ర



పల్లెనిద్ర చేస్తున్న మండల పార్టీ అధ్యక్షుడు రేగబోయిన స్వామి

అనంతగిరి: మండలంలోని పెద్దూరు గ్రామంలోని పల్లెనిద్రను ఎంపీపీ శెట్టి నీలవేణి, మండల పార్టీ అధ్యక్షుడు రేగబోయిన స్వామి, నాయకులు, కార్యకర్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా గ్రామంలోని మహిళలతో సమావేశం ఏర్పాటుచేసి, నాలుగున్నరేళ్ల పాలనలోని ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించారు. అనంతరం పల్లెనిద్రను చేపట్టారు. మండల పార్టీ మాజీ అధ్యక్షుడు శెట్టి ఆనంద్, నాయకులు సూర్యానారాయణ, గంగులు, లక్ష్మణరావు, ఈశ్వరరావు, నవీన్ పాల్గొన్నారు.

తపాలా సేవలపై అవగాహన



అవగాహన కల్పిస్తు ర్యాలీ నిర్వహిస్తున్న పోస్టల్ శాఖ అధికారులు, సిబ్బంది

రాజవొమ్మంగి: మండలకేంద్రంలో తపాలా శాఖ అధికారులు, సిబ్బంది గురువారం జనంలోకి మనం అంటూ భారీ ర్యాలీ నిర్వహించారు. తపాలా శాఖ అందిస్తున్న సేవలను వివరించారు. ఐపీఓ లెక్కల నాయుడు మాట్లాడుతు ప్రజలు పోస్టాఫీస్‌లో విరివిగా ఖాతాలు తెరవాలని పిలుపునిచ్చారు. గ్రామీణ తపాలా జీవిత బీమా పథకంపై అవగాహన కల్పించారు. సబ్ పోస్ట్ మాస్టారు ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

యూటీఎఫ్ చేయూత



సిబ్బందికి సాయమందిస్తున్న ఏజెన్సీ డీఈవో మల్లేశ్వరరావు, నేత కృష్ణ

గంగవరం : స్థానిక ఎమ్మార్సీలో పనిచేస్తున్న సీఆర్‌టీలు, కంప్యూటర్ అసిస్టెంట్, ఎంఐఎస్ కో–ఆర్డినేటర్, ఆఫీస్ సబార్డినేట్‌లకు యూటీఎఫ్ మండలశాఖ చేయూతను ఇచ్చింది. మండల విద్యా వనరుల కేంద్రంలో పనిచేస్తున్న సిబ్బంది ఆరుగురికి జీతాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో యూటీఎఫ్ సభ్యులు సాయమందించారు. ఇందులో భాగంగా యూటీఎఫ్ సభ్యులైన ఉపాధ్యాయులు సేకరించిన రూ 45వేలతో బియ్యం, నిత్యావసర సరకులు, ఒక్కొక్కరికి రూ 5,000 చొప్పున ఆరుగురికి జిల్లా విద్యాశాఖాధికారి వై.మల్లేశ్వరరావు, ఎంఈవో –2 టి.మల్లేశ్వరరావు , రంపచోడవరం కె.వి.వి.సత్యనారాయణ, యూటీఎఫ్ జిల్లా కోశాధికారి కృష్ణ చేతుల మీదుగా సాయమందించారు. ప్రతినిధులు రఘుబాబు, రాంబాబు, బుజ్జిదొర, రుక్మిణి దేవి , సత్య కిరణ్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, వెంకన్నదొర పాల్గొన్నారు.

14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

హుకుంపేట: మండంలోని జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్టు గ్రంథాలయాధికారి వి.మానస తెలిపారు. వారోత్సవాలను పురస్కరించుకొని పుస్తకాల ప్రదర్శన, ఆటలు, పాటల పోటీలతో పాటు వివిధ రకాల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయనున్నట్టు ఆమె తెలిపారు.



కించుమండలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు



అరకులో ప్రభుత్వ పథకాలపై ప్రచారం చేస్తున్న పాంగి చిన్నారావు, పార్టీ నాయకులు



అనంతగిరిలో మాట్లాడుతున్న మండల పార్టీ అధ్యక్షుడు స్వామి



అరకులోయలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ రోషిణి, నేతలు



అరడకోటలో స్థానికులకు పథకాలను వివరిస్తున్న నాయకులు

జగనన్న పాలనలోనే రాష్ట్రం సుభిక్షం

పాడేరు రూరల్ : 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా గురువారం విజయంతంగా ప్రారంభమైంది. వాడవాడలా జరిగిన కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమానులు తరలివచ్చారు. కార్యక్రమంలో భాగంగా వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం కేటాయిస్తున్న నిధులు, లబ్ధిదారుల వివరాలతో కూడిన బోర్డులను ప్రదర్శించారు.గృహసారథులకు కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల భవిష్యత్‌కు భరోసా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ద్వారే సాధ్యపడుతుందన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సుపరిపాలనతో రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం విస్తృతంగా సాగుతోందన్నారు. ప్రజల కష్టాలు తెలుసుకున్న వ్యక్తిగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకమైన కార్యక్రమలకు శ్రీకారం చుడుతున్నారన్నారు. మండలాల వారీగా ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా కేటాయించిన నిధులను వివరించారు. ప్రభుత్వం చేపడుతున్న గ్రామ సచివాలయ సేవలు ఇతరత్రా అంశాలను వివరించారు. ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. పాడేరులో ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి ఆదేశాల మేరకు పార్టీ శ్రేణులు చేపట్టిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సీదరి రాంబాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సూరిబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి సీదరి మంగ్లన్నదొర, పార్టీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు గబ్బాడ చిట్టిబాబు, గ్రామ సచివాలయల మండల కన్వీనర్ కోటిబాబు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు బసవన్నదొర, సర్పంచ్‌లు రాంబాబు, సన్నిబాబు, నీలకంఠం, లక్ష్మణరావు, చిట్టిబాబు, ఎంపీటీసీలు నర్సింహామూర్తి, రామకృష్ణపాత్రుడు, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నాగేంద్ర, యువజన విభాగ మండల అధ్యక్షుడు కొండాజీ, మండల ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, ఏఎంసీ వైస్ చైర్మన్ కొండబాబు, నాయకులు లింగమూర్తి, సత్యనారయణ, నరేష్, అబ్రహం, ఊర్వశిరాణి, తదితరులు పాల్గొన్నారు.

దుంబ్రిగుడ: కించుమండలో అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఆదేశాల మేరకు జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మల్లేశ్వరరావు, ఎంపీపీ బాక ఈశ్వరి, జెడ్పీటీసీ జానకమ్మ, వైస్ ఎంపీపీలు లలిత, ఆనందరావు, నాయకులు శాంతి, జగ్గ నాయుడు,గణపతి, సర్పంచ్‌లు చెల్లమ్మ, వెంకటరావు, సుబ్బారావు, ఎంపీటీసీలు విజయ, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

అరకులోయ రూరల్: చొంపి, గన్నెల పంచాయతీల్లో జరిగిన కార్యక్రమాల్లో జెడ్పీటీసీ సభ్యురాలు శెట్టి రోషిణి, ఎంపీపీ రంజపల్లి ఉషారాణి, మండల కన్వీనర్ సంపత్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్, సర్పంచ్ సుభద్ర, ఎంపిటీసీ సభ్యుడు ఆనంద్‌కుమార్, నాయకులు తిరుపతి, బాలరాజు, జీనబందు, భాస్కర్‌రావు, గోవింద్, సుందర్‌రావు, ప్రకాష్,ప్రసాద్, పరుశురాం.

అనంతగిరి: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రేగబోయిన స్వామి, వైస్ ఎంపీపీ దూరు జయవర్ధిని, ఎంపీటీసీలు మితుల, అశోక్, సర్పంచ్‌లు సింహాద్రి, సన్యాసిరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సూర్యానారాయణ, జేసీఎస్ కన్వీనర్ నవీన్, గంగులు, లక్ష్మణ్‌రావు, గంగరాజు, దానియేలు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



పాడేరు పాత బస్టాండ్ వద్ద వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న పార్టీ శ్రేణులు



చీడిపాలెంలో పార్టీ జెండాను ఆవిష్కరించిన ఎంపీపీ రమేష్, నేతలు

పెదబయలు: మండలంలోని అరడకోట, వనభంగి, బొంగదారి గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో పార్టీ రాష్ట్ర కార్యదర్శి జంగి సూర్యనారాయణ, ఎంపీపీ బొండా వరహాలమ్మ, జెడ్పీటీసీ సభ్యుడు బొంజుబాబు, వైస్ ఎంపిపి కొర్రారాజుబాబు, సర్పంచ్ సురేష్‌కుమార్, నాయకులు అజయ్‌కుమార్, గంగాభవానీ, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు: చీడిపాలెం పంచాయతీలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ బడుగు రమేష్, మండల పార్టీ అధ్యక్షుడు జల్లి బాబులు, సచివాలయ కన్వీనర్ సుధాకర్, జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, సర్పంచ్ సోమన్నదొర, జిల్లా ఎక్జుక్యూటీవ్ సభ్యులు సూరిబాబు, గంగాధర్, కన్వీనర్ రమేష్, ఎంపీడీవో లాలం సీతయ్య తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరం: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ మంగా బొజ్జియ్య, వైస్ ఎంపీపీ బాలకృష్ణ, అన్నవరం దేవస్థానం డైరెక్టర్ కారుకోడి పూజ, మండల కన్వీనర్ రామన్నదొర, పార్టీ జిల్లా మహిళా అధ్యక్షరాలు రూతు, ఎంపీటీసీ లక్ష్మి, వలీ, వ్యవసాయ కమటీ చైర్మన్ రత్నరాజు, సచివాలయ కన్వీనర్ రామకృష్ణదొర, దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ లాలీ, నాయకులు కాంతం, శేఖర్, చితుకులయ్యరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వై.రామవరం: మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ కడబాల ఆనందరావు, జెడ్పీటీసీ కర్ర వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీలు ముర్ల జోగిరెడ్డి, వలాల విశ్వమ్మ, ఎంపీటీసీ వీరమళ్ళ సుబ్బలక్ష్మి, సర్పంచ్ పల్లాల బాలురెడ్డి, మండల కన్వీనర్ మామిడి అప్పారావు, నాయకులు కనకరాజు, నారాయణరావు, త్రిమూర్తులు, అబ్బాయిరెడ్డి, తమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గంగవరం: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు బేబిరత్నం, ఎంపీడీవో బి.శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ గంగాదేవి, సర్పంచ్ కలుముల అక్కమ్మ, రాజులమ్మ, శివ, మండల కన్వీనర్ అప్పలరాజు, మండల సచివాలయ కన్వీనర్ శ్రీను, సచివాలయ కార్యదర్శి కృష్ణస్వామి, అరకు పార్లమెంట్ జిల్లా కార్యదర్శి బాబి తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ , ఎంపీటీసీ సభ్యురాలు గంగదుర్గ, మాజి సర్పంచ్ అప్పారావు, సర్పంచ్ మురళీకృష్ణ, నాయకులు శాంతకుమారి, అధికారి సత్యన్నారాయణ, ముసలయ్య, కామేష్, చంద్రరావు, కుశరాజు, వెంకటరమణ, దుర్గాప్రసాద్, వీరబాబు, తహసీల్దార్ వైవీ. సుబ్రహ్మణ్యాచారి, ఎంపీడీవో యాదగిరీశ్వరరావు, ఈఓపీఆర్డీ శ్రీనివాస్, సీడీపీవో దేవమణి తదితరులు పాల్గొన్నారు.

దేవీపట్నం: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ కుంజం మురళి, జెడ్పీటీసీ సభ్యురాలు సిరసం సత్యవేణి, ఎంపీడీఓ రత్నకుమారి. వివిధ శాఖల అధికారులు, బాబ్జి, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



వై.రామవరంలో మాట్లాడుతున్న ప్రజాప్రతినిధులు, నేతలు



గంగవరంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ కృష్ణారెడ్డి, తదితరులు



రాజవొమ్మంగిలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు



అగ్రహారం కాలనీలో పార్టీ జెండా ఆవిష్కరణ



రంపచోడవరంలో బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న పార్టీ నాయకులు

గడప గడపలో సంక్షేమ వెలుగులు

చింతపల్లిరూరల్: మండలంలోని కుడుముసారి పంచాయతీలోని మెరికలు, వంచలందుర్గం, సంపగిపుట్టు, భీమనపల్లి, గొర్రెలమెట్ట, వందనపల్లి, కిలుములు గ్రామాల్లో గురువారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో 257 గడపలను సందర్శించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలుతీరును వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో గడప గడపలో సంక్షేమ వెలుగులు విరజిల్లుతున్నాయన్నారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, సుపరిపాలనను చూసి ప్రతిపక్షాలు ఓర్వలేకపోతున్నాయన్నారు. చంద్రబాబు హయాంలో ఒక్క పథకం అమలుచేసిన దాఖలాలు లేవని స్పష్టం చేశారు. చింతపల్లిలో వంద పడకల ఆసుపత్రిని జగనన్న ప్రభుత్వం నిర్మిస్తోందన్నారు. ప్రజా సంక్షేమమే పరమావధిగా పాలన సాగిస్తున్న జగన్‌మోహన్ రెడ్డిని మరలా ముఖ్యమంత్రిగా గెలిపించేందుకు అందరు వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలపాలని కోరారు. ఎంపీపీ అనూషాదేవి, జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య, ఎంపీడీవో ఆశాజ్యోతి, ట్రైకార్ డైరెక్టర్ లోవరాజు, మండల పార్టీ అధ్యక్షుడు రవి, సర్పంచ్ కాంతమ్మ, ఎంపీటీసీలు పార్వతి, ధారలక్ష్మి, కో–ఆప్షన్ సభ్యుడు నాజర్‌వలీ తదితరులు పాల్గొన్నారు.



కుడుముసారిలో సంక్షేమ పథకాల బ్రోచర్లు అందజేస్తున్న పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

అడ్డతీగల: మండలం గొంటువానిపాలెంలో గురువారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో 245 గడపలను వారు సందర్శించారు. ఇంటింటికీ వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారం చేపట్టిన నాటి నుంచి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన పరిపాలన కొనసాగిస్తున్నారన్నారు. జగనన్న పాలనలో చరిత్రలో ఎన్నడూ జరగని రీతిలో సంక్షేమం, అభివృద్ధి జరుగుతుందన్నారు. వైద్యానికి ప్రాధాన్యత ఇస్తూ వైద్య పరంగా ఎన్నడూ లేని సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. పాలకులకు సంపూర్ణ మద్దతు ఇచ్చి జగనన్న సర్కారుని భవిష్యత్‌లోనూ తెచ్చుకోవాలన్నారు. ఎంపీపీ బొడ్డపాటి రాఘవ, జెడ్పీటీసీ సభ్యుడు మద్దాల వీర్రాజు, వైఎస్ ఎంపీపీలు బాల సుబ్రహ్మణ్యం, కరణం వీర వెంకట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాలను వివరిస్తున్న రంపచోడవరం ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు

'పల్లెకు పోదాం' విజయవంతం

గూడెంకొత్తవీధి/అనంతగిరి/హుకుంపేట: ప్రభుత్వం చేపట్టిన పల్లెకు పోదాం కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా విజయవంతమైనట్టు అధికారులు, నాయకులు చెబుతున్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామాల్లో పర్యటించి, ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల గురించి స్థానికులకు అవగాహన కల్పించారు. అనంతరం సంక్షేమ పథకాల బోర్డులను గ్రామసచివాలయాల వద్ద ఏర్పాటుచేశారు. జీకే వీధిలో ఎంపీడీవో ఉమా మహేశ్వరరావు, ఈవోపీఆర్డీ పాపారావు, సర్పంచ్ సుభద్ర, నాయకులు లక్ష్మణ్, సర్పంచ్ రామకృష్ణ, అనంతగిరిలో ఎంపీపీ శెట్టి నీలవేణి, వైస్ ఎంపీపీ జయవర్ధిని, మండల పార్టీ అధ్యక్షుడు స్వామి, ఎంపీడీవో శ్రీహర్షిత్, ఎంఎల్‌వో సత్యనారాయణ, హుకుంపేటలో జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొండబాబు, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పాంగి సింహాచలం, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ కొండలరావు, సర్పంచ్ వెంకటపూర్ణిమ, నాయకులు సింహాచలం, జయరామ్, పాంగి అనిల్, చిన్నయ్య, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.



అనంతగిరిలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ నీలవేణి, నేతలు

గ్రామాల్లో అభివృద్ధి పనులు ప్రారంభం



నువ్వగుడలో తాగునీటి ట్యాంకు ప్రారంభిస్తున్న సర్పంచ్ సునీత, ఎంపీటీసీ జెమ్మ, నేతలు



మర్రివాడలో రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ రమేష్



రావిమానుపాలెంలో పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ రత్నకుమారి, గొడ్డేటి మహేష్

దుంబ్రిగుడ: మండలంలోని గసభ పంచాయతీ నువ్వగుడ గ్రామంలో మండల పరిషత్ నిధులు రూ.1.20లక్షలతో నిర్మిస్తున్న తాగునీటి ట్యాంకు నిర్మాణ పనులను సర్పంచ్ సునీత, ఎంపీటీసీ సభ్యురాలు జెమ్మ గురువారం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం గిరిజన గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేసిందన్నారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఉప సర్పంచ్ మహాదేవ్, నాయకులు సింహాచలం, కృష్ణారావు, మండల పార్టీ అధ్యక్షుడు మల్లేశ్వరరావు, గణపతి, నరేష్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు: మర్రివాడలో రెండు సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఎంపీపీ బడుగు రమేష్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి కూడా పరుగులు పెడుతున్నాయన్నారు. ప్రతి పేదవాడి ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం విశేష కృషి చేస్తోందన్నారు. సర్పంచ్ సత్యవతి, చిన్నారావు, చీడిపాలెం సర్పంచ్ సోమన్నదొర, మాజీ సర్పంచ్ తాతారావు, నాయకులు ఆనంద్, రాజుబాబు, సతీశ్, సచివాలయం కార్యదర్శి విజయ్ ఆశోక్, ఇంజనీరింగ్ సహాయకులు ప్రసాద్, అర్జున్‌రావు పాల్గొన్నారు. వెలగలపాలెం పంచాయతీ రావిమానుపాలెంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు జిల్లా గ్రీవెన్స్‌సెల్ అధ్యక్షుడు గొడ్డేటి మహేశ్ , సర్పంచ్ రత్నకుమారి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఎంపీ మాధవి నిధులు కేటాయిస్తున్నారని, తాగునీరు, రహదారులు, డ్రైనేజీ తదితర సమస్యలు పరిష్కారమవుతున్నాయన్నారు. గంగ, పవన్, సత్తిబాబు, వెంకటరమణ పాల్గొన్నారు



దొరగూడ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ బాబూరావు, ఎంపీటీసీ గణపతి, నేతలు

ముంచంగిపుట్టు: మండలంలోని పెదగూడ పంచాయతీ దొరగూడ గ్రామంలో రహదారి పనులను సర్పంచ్ ఎం.బాబూరావు, ఎంపీటీసీ గణపతి, నాయకులు గురువారం ప్రారంభించారు. అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, జెడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్రలకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బాబురావు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా గిరిజన గ్రామాలకు జగనన్న ప్రభుత్వ హయంలో రవాణా వ్యవస్థ మెరుగువుతుందన్నారు. నాయకుడు దాసు, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

ఎటపాక: మండలంలోని బుట్టాయిగూడెంలోని శివాలయం పునర్నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపన పూజలు చేశారు. కూనవరం , భద్రాచలం ప్రధాన రహదారి పక్కనే ఉన్న శివాలయానికి నూతన ఆలయాన్ని నిర్మించేందుకు ఆలయ కమిటీ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా నిర్మాణానికి అరవా కామేశ్వరరావు, కుసుమరాజు సురేష్ దంపతులచే శంకుస్థాపన పూజలను అర్చకులు కృష్ణమాచార్యులు నిర్వహించారు.ఆలయ నిర్మాణానికి తోటపల్లి ఎస్‌బీఐ కొంత సాయాన్ని అందిస్తుంది. అదే విధంగా నూతన ఆలయాన్ని నిర్మించేందుకు దాతలు సహకరించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఆలయాన్ని త్రయంబకేశ్వర శివాలయంగా నామకరణం చేశారు.



శంకుస్థాపన పూజలు చేస్తున్న భక్తులు

65 పశువులకు వైద్యసేవలు

వై.రామవరం: మండలంలోని కోట గ్రామంలో గురువారం మండల పశువైద్యాధికారి డాక్టర్ వీరేంద్ర ఆధ్వర్యంలో పశు విజ్ఞాన సదస్సు నిర్వహించారు. పశువులు తదితర పెంపుడు జంతువులకు సోకే వివిధ వ్యాధులు, వాటి నివారణ చర్యలు, తీసుకోవలసిన జాగ్రత్తలపై పాడి రైతులకు అవగాహన కల్పించారు. ఏదైనా వ్యాధి సోకితే వెంటనే సచివాలయంలో పశు సంవర్ధకశాఖ సిబ్బందికి తెలియజేస్తే సకాలంలో వైద్యసేవలు అందిస్తామన్నారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరంలో 65 పశువులు, తదితర పెంపుడు జంతువులకు వైద్యసేవలు అందించి, పాడి రైతులకు మందులు పంపిణీ చేశారు. పాడి రైతులు, వెటర్నరీ అసిస్టెంటులు పాల్గొన్నారు.



కోట గ్రామంలో రైతులకు పశువులు మందులు పంపిణీ చేస్తున్న వైద్యాధికారి వీరేంద్ర

సీపీఎం సభ పోస్టర్ ఆవిష్కరణ

ఎటపాక: విజయవాడలో సీపీఎం ఆధ్వర్యంలో ఈనెల 15న నిర్వహించనున్న ప్రజారక్షణభేరి బహిరంగ సభ వాల్ పోస్టర్‌ను గురువారం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ బీజేపికి వ్యతిరేకంగా సీపీఎం దేశవ్యాప్తంగా పోరాడుతుందన్నారు. నేతలు ఐవి, అర్జున్, పద్మ, బాలకృష్ణ, హుస్సేన్, సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

సంత స్థలాలు ఆక్రమిస్తే కఠిన చర్యలు

పాడేరు రూరల్ : ఏజెన్సీలో వారపు సంత స్థలాలు ఆక్రమణలు గురైతే చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని పాడేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూతంగి సూరిబాబు స్పష్టం చేశారు. పాడేరు వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ కార్యాలయంలో గురువారం పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారపు సంతల్లో వ్యాపారులు, ప్రజల సౌకర్యార్థం నిర్మించిన సంత షెడ్లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వారపు సంతల్లో వ్యాపారులు తూనికలు, కొలతల్లో మోసాలకు పాల్పడితే తమకు ఫిర్యాదు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సంత స్థలాలు ఆక్రమణకు గురికాకుండా ఉండేందుకు ప్రహరీల నిర్మించేందుకు తీర్మాణం చేశామన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కూతంగి సూరిబాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఏఎంసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాఫీ రైతుల వినతి

గూడెంకొత్తవీధి: జాతీయ రహదారి-516/ఈ నిర్మాణంలో భాగంగా రోడ్డుకు ఇరువైపులా ఉన్న కాఫీ తోటలను కోల్పోతున్న రైతులకు పరిహారం అందజేయాలని కోరుతూ గురువారం పెదవలస వీఆర్‌వో గంగాభవానీ సమక్షంలో డిటీ కుమారస్వామికి రైతులు వినతిపత్రం అందజేశారు. తోటలను కోల్పోతున్న తమను ఆదుకోవాలని బాధిత రైతులు కోరారు. సర్పంచ్ వంశీకృష్ణ, వైస్ ఎంపీపీ ఆనంద్, వైస్ సర్పంచ్ కుమారి, మండల కో-కన్వీనర్ రమేష్ పాల్గొన్నారు.